మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

గురువారం 21 మార్చి 2024 | పేజీలు 8

# గతంలో వివక్షకు గురైన పాలమూరు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజేపి, బిఆర్ఎస్ నాయకులు
- పెద్ద పెద్ద నాయకులకు సైతం మోడి దర్శనం దొరకదు, ఆయన కనిపించేది టివిలో మాత్రమే
- ప్రజా సంక్షేమం కోసం, పేదల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గతంలో వివక్షకు గురైన మహబూబ్ నగర్ ను ఇకనైనా అభివృద్ధి చేసుకుందాం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ ఫంక్షన్ హాల్ లో చేరికల కమిటి కన్వీనర్ సత్తూరు చంద్రకుమార్ గౌడ్, కో కన్వీనర్ మహ్మద్ సిరాజ్ ఖాద్రీ ఆధ్వర్యంలో, హన్వాడ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తాజా మాజీ సర్పంచ్ లు ఎఐసిసి కార్యదర్శి, మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి  సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బిజెపితో మాత్రమే పోటీ ఉంటుందని, బిఆర్ఎస్ అసలు పోటీ ఇవ్వదని, ప్రజల అవసరాలు గుర్తించి, పేదల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం మిగతా 2లో

## అధికారులకు సవాలుగా మారిన ..

# ఇసుక దందా



- అధికారుల కదలికలపై నిఘా సమాచారంతో అప్రమత్తమౌతున్న మాఫియా
- పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయంటున్న తహశీల్దార్ నాన్య నాయక్







**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ఇసుక సరఫరా చేస్తున్న వాహనాలను పెట్టుకునేందుకు డంప్ ను సీజ్ చేసేందుకు సమాచారం అందిన వెంటనే అధికారులు బయలుదేరిన వెంటనే ఆ ఇసుక సరఫరా చేసే వారికి కొందరు వ్యక్తులు నిఘా పెట్టి ఇసుక సరఫరా చేస్తున్న వారికి సమాచారం అందిస్తున్నారు. రెవెన్యూ పోలీసు అధికారులు అక్కడ వెళ్లేలోపు వాహనాలను తీసుకెళుతున్నారు. అక్కడ చేసేదేమీ లేక తిరిగి వస్తున్నారు. న్యూస్ పేపర్‌లో వార్తలు వస్తున్న సందర్భంగా తహశీల్దార్ నాన్య నాయక్ గిర్దావారు కిరణ్ కుమార్ ను ఆదేశించడంతో డంప్ ను సీజ్ చేసేందుకు వెళ్లిన తర్వాత అక్కడ ఫిల్టర్ చేసిన ఇసుక లేకపోవడంతో గిర్దావారు కిరణ్ కుమార్ తిరుగుప్రయాణం అయ్యారు. ఈ విషయంపై మిగతా 2లో



# సివిల్ సప్లై అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం కలెక్టరేట్లోని తనచాంబర్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసారి ఖరీఫ్‌లో వరిసాగు అంచనా, దిగుబడి గురించి ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని అడిగారు. జిల్లాలోని33 పెట్రోల్ పంపులలో  వినియోగదారుల కోసం మూత్ర శాలలు, మరుగుదొడ్లు ఉన్నాయా లేదా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సివిల్ సప్లై డిఎం దేవదాస్, డి ఎస్ ఓ సుదర్శన్ పాల్గొన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పాత్రికేయులు సహకరించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పాత్రికేయులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి బి.యం.సంతోష్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నాగర్‌కర్నూల్ సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులతో  సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,  భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి గజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26  న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఓటరు జాబితా ప్రకారం 243353 మంది పురుషులు, 251573 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు మొత్తం 494945 మంది ఓటర్లు ఓటరు జాబితాలో  ఉన్నారని తెలిపారు. 97 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి మాత్రమే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హెూమ్ ఓటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు గద్వాల నియోజకవర్గంలో 303, అలంపూర్ నియోజకవర్గంలో  290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గద్వాలలో  161, అలంపూర్ లో 146 ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎస్ఎస్‌టి, వీఎస్‌టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేసి అక్రమంగా నగదు మద్యం రవాణా చేయకుండా అరికట్టడం జరుగుతుందన్నారు. సరిహద్దు ప్రాంతాలలో అక్రమాలు జరగకుండా నివారించేందుకు గద్వాలలో మూడు చెక్ పోస్టులు, అలంపూర్ లో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడే వారిపై సి - విజిల్ ద్వారా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, వచ్చిన ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కరించడం మిగతా 2లో

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం

# కలిసికట్టుగా పనిచేద్దాం

## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో  కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కలసికట్టుగా పని చేద్దామని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. బుధవారం అచ్చంపేట మండలం పరిధిలో గల నడింపల్లి గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అందరు కలిసి కట్టుగా పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో వివిధ పార్టీలకు చెందిన నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థుల గట్టి పోటీ ఉంటుందని, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిగా వివరించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ పార్లమెంటు స్థానాలను కేంద్రంలో అధికారాల్లోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు గ్రామస్థాయిలో వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఇసుక దందా

(మొదటిపేజీ తరువాయి)

వివరణ ఇవ్వాలని తహశీల్దార్‌ను కోరగా ఇసుక సరఫరా చేస్తున్న విషయం వాస్తవమే కాని వారు తెలివిగా తప్పించుకుంటున్నారు.అలాంటి వారిని వారి వాహనాలను విడిచిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.వారు చేసే అక్రమ ఫిల్టర్ దందా మండల శివారు ప్రాంతం కావడంతో కొంత జాప్యం జరుగుతోంది అని అన్నారు.ప్రత్యేక చొరవ తీసుకుని పట్టిబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై అభిషేక్ రెడ్డిని వివరణ ఇవ్వాలని సంప్రదించగా ఇసుక సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వాహనాలను యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు వినియోగించుకోవాలి : చైర్మన్ డా చంద్రకిరణ్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** కొత్తపేట గ్రామం, హన్వాడ మండలం లో బుధవారం పాలమూర్ విశ్వవిద్యాలయ 1వ యూనిట్ వాలంటీర్స్ ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం ముందు వాలంటీర్స్ మానవహారం నిర్వహించి,ఓటు మన హక్కు అమ్మరాదు కొనరాదు, ఓటు వజ్రాయుధం అని నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ డా చంద్ర కిరణ్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకై అప్లై చెయ్యాలని, యువత రాజకీయాలలోకి రావాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యత అని, వాలంటీర్స్ గ్రామం లో ఉన్న ఓటర్లు సరైన వ్యక్తి కి ఓటు వెయ్యాలని అన్నారు. కార్యక్రమం లో వైస్ చైర్మన్ డా కృష్ణయ్య, డా కిషోర్, డా అర్జున్ కుమార్,డా కరుణాకర్ రెడ్డి, డా జిమ్మి కార్టన్, వాలంటీర్స్, గ్రామస్తులు తిరుపతన్న, ఆంజనేయులు, ప్రోగ్రాం అధికారి డా రవి కుమార్ పాల్గొన్నారు.

## కూలీలకు సౌకర్యాలు కల్పించాలి : డిఆర్డిఓ నర్సింలు



**గండీడ్ మేజర్‌న్యూస్:** పనిప్రదేశంలో కూలీలకు వసతులు కల్పించాలని డిఆర్డిఓ నర్సింలు అన్నారు.బుధవారం గండీడ్ ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ నర్సింలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోజు 100 మంది కూలీలు పనికి వచ్చే విధంగా చూడాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు.కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించే విధంగా చూడాలని సూచించారు.సిబ్బంది సకాలంలో విధులకు హాజరై కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మిల్లెట్ సెంటర్ ను,విజయ డైరీ ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో అంబుడ్స్ పర్సన్ సంతోష్, ఏపీవో హరిచంద్రుడు,ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల మీద దాడి ముగ్గురిపై కేసు నమోదు

### - అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తే చర్యలు తప్పవు - ఎస్సై జగన్మోహన్

**లింగాల ,మేజర్ న్యూస్:** పల్లెల్లో అక్రమంగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు సాగిస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని లింగాల ఎస్సై జగన్మోహన్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి పోలీస్ సిబ్బందితో కలిసి అప్పాయి పల్లి గ్రామంలో భాను ప్రకాష్, రాంపూర్ గ్రామంలో శ్రీకాంత్ ,చంద్రశేఖర్ లకు చెందిన కిరాణం దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. అట్టి దుకాణాలలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తుండడం గుర్తించమని, మద్యాన్ని స్వాధీనపరచుకొని దుకాణ యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఇకపై ఎవరైనా కిరాణా షాపులలో గాని, ఇండ్లలో గాని, చిల్లర దుకాణాల్లో గాని అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### దేశం బాగుండాలన్నా, దేశ భవిష్యత్ బాగుండాలన్నా

# మోడీ సర్కార్ రావాల్సిందే

**- ఇంటి దేవుడు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న డీకే అరుణ - బిజెపి జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ**





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేశం బాగుండాలన్నా, దేశ భవిష్యత్తు బాగుండాలన్నా మరోసారి మోడీ సర్కార్ రావాల్సిందేనని బిజెపి జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తన ఇంటి దైవం అయినా చిన్న రాజమూర్ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఆలయంలోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తన విజయం సాధించేలా ఆశీస్సులు అందించాలని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో పాలమూరు లో బిజెపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పాలమూరు ప్రజల ఆశీస్సులు కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలన తీరే మమ్మల్ని గెలిపిస్తుందని అన్నారు. దేశం కోసం సనాతధర్మం రక్షణ కోసం ,సంస్కృతి



పరిరక్షణ కోసం నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని కావాల్సింది అని అన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభంజనం మొదలైందని ఆ గాలికి కాంగ్రెస్ బిఆర్ఎస్ లు కొట్టుకుపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. 500 ఏళ్లుగా ఎదురు చూస్తున్న హిందువుల చిరకాల కల రామ మందిరం నిర్మించి బాల రాముని ప్రాణ ప్రతిష్ట చేసిన ధర్మ రక్షకుడు మన ప్రధానమంత్రి మోడీ ఒక్కడే అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు తల్లోజీ ఆచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజా రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్త కాపు నారాయణరెడ్డి,నాగిరెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పాత్రికేయులు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఐదు ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. అన్నిపోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఎన్నికలనిర్వహణకు అవసరమైన ఈవీఎంలు, వివి ప్యాడ్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలలో భాగంగా ర్యాలీలు ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పొలిటికల్ పార్టీలు సువిధ ఆప్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే రెండు రోజులలో అనుమతించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ఈవీఎంలు, ఎన్నికల సిబ్బందికి రాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరుగుతుందన్నారు. గత శాసనసభ ఎన్నికలను నిర్వహించిన అనుభవంతో, పార్లమెంటు ఎన్నికలను కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలలో భాగంగా నామినేషన్లు కౌంటింగ్ ప్రక్రియ నాగర్ కర్నూల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలో ఇప్పటి వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదయ్యే విధంగా మీడియా ప్రతినిధులు సహకరించాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఫామ్ - 6 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా కూడా పెద్ద ఎత్తున ఓటరు నమోదు పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో డూప్లికేట్ ఓటర్లను గుర్తించి దాదాపుగా తొలగించడం జరిగిందని తెలియజేశారు. ఓటు హక్కు కలిగి ఉన్నవారు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని సూచించారు. ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ఓటర్లు కూడా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుకు రావాలన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి మొహమ్మద్ అరిఫుద్దీన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ నరేష్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గతంలో వివక్షకు గురైన పాలమూరు

(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలనీ, టివిలో కనిపించే మోడి ఏ అభివృద్ధి చేయడని ఏ కార్యకర్తకు, ఏ నాయకునికి సైతం మోడీ దర్శనం దొరకదని, ఇంకా సామాన్యుడి సమస్యలు ఎలా పరిష్కారం ఇస్తారని, ఇక అభివృద్ధి ఏమి చేస్తారని ఆయన ప్రశ్నించారు .

●సంక్షేమం మీద ధ్యాస ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అందుకే మూడు నెలల కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు దిశగా ఉచిత బస్సు, 500/- లకే గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాల తోపాటు సామాన్యుడికి సంక్షేమం అందుబాటులో ఉండేందుకు 16 కార్పోరేషన్ లను ఏర్పాటు చేశారని, 30 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చారని, అలాగే పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజ్ , లా కళాశాల ఏర్పాటు కు అనుమతి ఇచ్చారని ఆయన స్పష్టం చేశారు.

●సంగం బండ తొలగిస్తే 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది అని మన పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి , ఒప్పించి సంగం బండ తొలగించేందుకు కేవలం మూడు నెలల్లోనే నిధులు మంజూరు చేయించుకుని వచ్చి ఆ సంగం బండను తొలగించారని ఆయన తెలిపారు. అలాగే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందించే క్రమంలో దివిటీపల్లి గ్రామం దగ్గర ఇంకో ఐటి టవర్ ను కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అని ఆయన చెప్పారు.

●చల్లా వంశీచంద్ రెడ్డి డిల్లీలో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని జాతీయ స్థాయిలో నాయకులందరితో మంచి సంబంధాలు కలిగి ఉండడం



చేత మన మహబూబ్‌నగర్ జిల్లాకు ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరు చేయించుకుని తీసుకొచ్చి జిల్లా అభివృద్ధి చేసుకునేందుకు ఇదే గొప్ప అవకాశం అని ఆయన తెలిపారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తాజా మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలకు ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, చేరికల కమిటి కన్వీనర్ సత్తూరు చంద్రకుమార్ గౌడ్, కో కన్వీనర్ మహ్మద్ సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఎన్ పి వెంకటేష్, హనీఫ్ అహ్మద్, మారేపల్లి సురేందర్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, సుధాకర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి కృష్ణయ్య, మహబూబ్ నగర్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహా రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షులు మహేందర్, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్అలి, పెద్ద విజయ్ కుమార్, నవనీత, వసంత, శ్రీశైలం పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభం




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో శివగంగ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రొఫెటర్ సతీష్ కుమార్ తండ్రి లక్ష్మయ్య వారి ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాల నుండి ఈ అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం మార్చ్ నెల నుండి జూన్ నెల వరకు ప్రతిరోజు బాటసారి ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి ఈ అంబలిని తాగడం జరుగుతుందని తెలిపారు. మరికల్ ఎస్సై మురళి రిబ్బన్ కటింగ్ చేసి అయ్యప్ప చిత్రపటానికి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రవికుమార్. సూరిటి శ్రీనివాసులు. బోండాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సదస్సు కరపత్రం విడుదల



**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో బుధవారం రోజున సాగు భూమి రైతులకు పట్టాలు ఇవ్వాలి, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి, డబ్ల్యూటీవో నుండి భారత్ బయటకు రావాలి అంటూ ఈనెల 23వ తేదీ హైదరాబాదులో జరగబోయే రైతు సదస్సు కరపత్రమును బుధవారం ఐజ పట్టణ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిగోపాల్ పౌరాహక్కుల సంఘంజిల్లా నాయకులు విజయ భాస్కర్, ముత్తర్, రోజిత్, రాములు, సుంకన్న, శ్రీనివాసులు, మధు గౌడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతుల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ రైతు సదస్సుకు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ అభిప్రాయాలను తెలియజేస్తూ రైతులకు మద్దతు తెలపాలని అన్నారు.

## ఇషాక్‌ని పరామర్శించిన జడ్పీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షుడు ఇషాక్ అనారోగ్యం కారణంగా బాధపడుతుండటంతో విషయం తెలుసుకున్న సరిత బుధవారం వారి స్వగృహానికి ప్రత్యేకంగా వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు పాటించాలని త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తెలియజేయడం జరిగింది. సరితతో పాటు మధుసూదన్ బాబు, డిటిడిసి నరసింహ, భాస్కర్ యాదవ్ నాగేంద్ర యాదవ్ తుమ్మల నరసింహులు, ఎక్స్ కౌన్సిలర్ ఎల్లప్ప, ఇసుక పరిసరములు, కొత్తగణేశ్, పులిపాటి, షమీ, మైను, కే కే వెంకట్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసమే పని చేస్తుంది అని అభివృద్ధిలో పాలు పంచుకోవడానికి కాంగ్రెస్ పార్టిలో చేయడం జరిగింది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్క బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసేందుకు సిద్ధంగా ఉంది అని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ ధర 500రూపాయలకేఇస్తుంది, పేద ప్రజలకు 200 యూనిట్ల విద్యుత్ సరఫరా, పది లక్షల రూపాయలు ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్యం అందించడం, రైతు భరోసాతో పాటు రైతు రుణ మాఫీ త్వరలో చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇక మున్ముందు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అని ఆయన పేర్కొన్నారు.

# ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివిద్దాం

**- ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం**

**- మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీ వాణీ**



**వనపర్తి న్యూటౌన్, మేజర్ న్యూస్ :** లింగ వివక్షకు తావు లేకుండా ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీ వాణీ పేర్కొన్నారు. బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం వారు వనపర్తి జిల్లాలోని పెద్ద గూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ఆడపిల్ల ఉండడం వల్ల ఆ ఇల్లు చాలా అందంగా ఉంటుందనీ, ఆడపిల్లలను ఎదగనిస్తే వారు ఇంటినే కాకుండా రాష్ట్రాన్ని ,దేశాన్ని పాలించే వారిగా తయారవుతారనీ తెలిపారు. గ్రామంలో బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఎవరైనా చిన్నవయసులోని పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే 1098, మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏ సమయంలోనైనా 181, వృద్ధులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు 14567 ఈ టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించడం ద్వారా ఒక వ్యక్తిని, ఒక కుటుంబాన్ని సమస్యల్లో నుంచి బయట వేసిన వారు అవుతారని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, ఎలాంటి సందేహాలు అవసరం లేదని కళాజాత కళాకారుల బృందంలోనీ కృష్ణ, సువర్ణ, రాధ ఆట పాటలతో వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సభ్యులు సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ. చంద్ర శేఖర్



**మక్తల్, మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్లు, ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మక్తల్ సిఐ చంద్రశేఖర్ అన్నారు. మక్తల్ టౌన్ లో ఆటోలు, జీప్ లు నడిపే డ్రైవర్లను బుధవారం ఉదయం మక్తల్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ సూచించారు. ఈ సందర్భంగా సిఐ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను, జీప్‌లను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమవెనక కుటుంబసభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని వాహనాలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగివాహనాలు నడపవద్దని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కల్పిస్తున్నామని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, ఆటో, జీప్ డ్రైవర్లు పోలీసు సిబ్బంది, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## పోషక ఆహారం పై అవగాహన పెరగాలి - ఐసిడిఎస్ సూపర్వైజర్ జగదీశ్వరి




**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు గర్భిణీలు గర్భవతులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ జగదీశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని కానుగుబండ గ్రామపంచాయతీ పరిధిలోగల కళ్యాణనగర్ తాండ అంగన్వాడీ కేంద్రంలో పోషక పక్ష వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయలు,పళ్ళు చిరుధాన్యాల స్టాల్ ఏర్పాటు చేశారు. మహిళలకు పోషకాహార విలువలపై సంపూర్ణ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జగదీశ్వరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునారు. ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు పచ్చిధాన్యాలు ఎక్కువ మొత్తంలో తమ ఇళ్లలో వినియోగించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులతో పాటు గర్భిణీలు బాలింతలకు సైతం మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు దీపికా రాణి, గంగాదేవి, శారద, అనిత అంగన్వాడి సహాయకులు మణెమ్మ మహిళలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి శంకర్




**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** జిల్లా ఇమినైజేషన్ అధికారి బలకంటి శంకర్ నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అన్ని రిజిస్టర్స్ తనిఖీ చేసి సిబ్బంది హాజరు శాతం పరిశీలించారు రోగులకు అందుతున్న సేవలు గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్రని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని మరికల్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించారు. అక్కడ యూనివర్సల్ ఇమినైజేషన్ సెషన్ పరిశీలించారు. పిల్లలకు టీకాల ఇచ్చేటప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రిజిస్టర్స్ పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది రాములు యంపిహెచ్ఈఓ అహ్మద్ ఇందిర ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు ప్రమీల అంజమ్మ నిర్మల రాజేశ్వరి భాగ్యమ్మ మణెమ్మ పాల్గొన్నారు

## పెండింగ్ బిల్లులు చెల్లింపులు హర్షనీయం - ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్

**పాలమూరు మేజర్ న్యూస్ :** గత రెండు ఏళ్లుగా ఈ కుబేర లో పెండింగ్ లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులను ప్రభుత్వం దశల వారీగా చెల్లింపులు చేయడం ప్రారంభించడం శుభ పరిణామమని ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంఘం పక్షాన అనేక పర్యాయాలు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తుల ఫలితంగా ఈ నెలాఖరులోగా అన్ని బిల్లులు ఉద్యోగస్తులకు చెల్లింపులు జరపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**గండీడ్ మేజర్‌న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలో బుధవారం సీసీ రోడ్డు పనులను గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుదర్శన్ రావు, శేఖర్ రెడ్డి,మల్కయ్య,రాజు, చెన్నయ్య,హనుమంతు, పాల్గొన్నారు.

## మట్టిని తరిలించి ఇసుక తయారు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలంటున్న పర్యావరణ నిపుణులు

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** వాగు పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు కారూర్, మల్లారెడ్డి పల్లి, ఇప్పటూర్ ,చౌటపల్లి ఇసుక తయారు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పర్యావరణ నిపుణులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వారిని అలాగే వదిలేస్తే మరింత మట్టిని తరిలించడం జరిగుతందని తెలిపారు. సహజ సంపద అయిన మట్టిని తరిలిస్తే పర్యావరణ కాలుష్యము ఏర్పడే అవకాశాలు ఉన్నాయి అని అంటున్నారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. భాద్యత ప్రజలకు కూడా ఉంది కానీ ప్రజలను అవగాహన కల్పించాలని పలువురు సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మల్లురవి ఎంపిక పట్ల హర్షం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డాక్టర్ మల్లు రవి ఎంపిక పట్ల వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తిని అధిష్టానం గుర్తించి ఎంపిక చేయడం పట్ల సోనియా గాంధీక కాంగ్రెస్ పార్టీ దేశ అధ్యక్షుడు ఖర్గ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కునికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు

## సారా అమ్ముతున్న మహిళ పట్టివేత,కేసు నమోదు చేసిన పోలీసు ఎస్సై తిరుపతి రెడ్డి



**రేవల్లి మేజర్‌న్యూస్:** రేవల్లి గ్రామంలో ఒక మహిళ అక్రమంగా సార దాచుకొని ఇతరులకు అమ్ముతుంది అనే పక్క సమా చారంపై మంగళవారం రోజు స్థానిక పోలీస్ ఎస్సై తిరుపతి రెడ్డి,పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలోని ఆమె ఇంటి వద్దకు వెళ్లి తనిఖీ చేయగా అక్కడ ఆమె నుండి నాలుగు లీటర్ల నాటు సార లభించింది. ఈ నాటు సారా ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.అక్రమంగా సారా అమ్ముతున్నందుకు ఆమె పై ప్రోహబిషన్ అక్ట్ 1995 7(ఏ) ఆర్/డబ్ల్యూ 8(ఈ) సెక్షన్ కింద కేసు నమోదు చేశామని ఎస్సై తిరుపతి రెడ్డి తెలిపారు. ఇకపై మండల పరిధిలో ఎవరు కూడా నాటు సారా తయారు చేయడం కానీ, అమ్మడం కానీ, చేయకూడదని, ఎవరైనా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నటైతే నేరంగా పరిగణించబడుతుంది. అలాగే వారి పై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎంపిపి గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట మండ లం అప్పక్ పల్లి గ్రామములో బుధవారం నారాయణపేట మండల %వీూా% మరియు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ అమ్మకోళ్ళ శ్రీనివాస్ రెడ్డి నూతన గృహప్రవేశ ప్రారంభ పూజా కార్యక్రమనికి నారయణ పేట మాజీ ఎమ్మెల్యే తెరాస జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో జడ్పీటిసి అంజలి రాములు తెరాస పార్టీ నాయకులు పుట్టి అంజి తదితరులు పాల్గొన్నారు.

# అవెన్యూ ప్లాంటేషన్ మద్యలో హైమస్ట్ లైట్స్ వెలగడం లేదు

**- పాలకుల వైపాల్యమా లేక అధికారుల నిర్లక్షమా**
**- అవెన్యూ ప్లాంటేషన్ మెంటేనెన్స్ గాలికి వదిలిన అధికారులు,**
**- పట్టించుకోని పాలకులు**



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట పట్టణంలో గత ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేశన్ మద్యన సింగారం క్రాస్ రోడ్డు నుండి ఇటు యాదగిరి రోడ్డు అటు దామరగిద్ద రోడ్డు వరకు ప్రభుత్వం వేల కోట్ల నిధులతో వేసింది. కానీ కొన్ని ఏరియాల్లో రాత్రి సమయంలో ఒక లైట్ కూడా వేలగడం లేదు ఆ ఏరియాలో మొత్తం అంధకారమే అంతేకాకుండ రెండు నెలల నుండి అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నీళ్ళు లేక ఎండిపోతున్నాయి. అసలు పాలకులు, అధికారులు ఉన్నారా లేరా ఇవి పాలకులకు, అధికారులకు కనబడవా అంటు ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎది ఏమైనా అధికారులు స్పందించి ఎండ కాలం లో మొక్కలకు ప్రతి రోజు నీళ్ళు పట్టి, లైట్స్ వెలిగెట్లు చూడాలని ఆయ కాలనీ వాసులు కోరుతున్నారు.

## ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- యునైటెడ్ ముస్లిం అడ్వైజరీ ఫోరం**




**పాలమూరు మేజర్ న్యూస్ :** ముస్లింల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని యునైటెడ్ ముస్లిం అడ్వయిజరీ ఫోరం కన్వీనర్ గులాం గౌస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ఫోరం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ డ్డి సహకారంతో మహబూబ్నగర్ పట్టణంలో ముస్లిం సంక్షేమానికి ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి పలు ప్రతిపాదనలు ఇచ్చామని, దానికి ఆయన సానుకూలంగా స్పందించి మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో నడిబొడ్డున ఉన్న ఉర్దూఘర్ నిర్మాణం కోసం రూ.15 కోట్లు, పాత డీఈఓ కార్యాలయం సమీపంలో రూ.25 కోట్లతో అన్ని వసతులతో కూడిన షాదీఖానా, అదే విధంగా మౌలాలిగుట్ట వద్ద ముస్లిం స్మశానవాటిక కోసం 5 ఎకరాలతోపాటు స్మశానవాటికల ప్రహారీగోడల కోసం రూ.5కోట్లు మంజూరు చేయడం. సంతోషంగా ఉందన్నారు. తమ ఫోరంకు ఈనెల 11వ తేదీన సీఎం కార్యాలయం నుంచి లేఖ అందినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, కృషి చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మెటర్నిటీ ఆస్పత్రి కోసం ప్రతిపాదించామని, త్వరలో ఆ కోరిక నెరవేరుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో ఫోరం కోకన్వీనర్లు మీర్ షోయబ్ అలీ, ఖాలిద్ నవీద్, ఆయా సంస్థల ప్రతినిధులు అవద్ బిన్ అహ్మద్ బాహియాల్, షేక్ సిరాజుద్దీన్, ఇస్మాయిల్, ఖాజా మైనద్దీన్ పాల్గొన్నారు.

## టెట్ నిబంధనను బేషరతుగా నిషేధించాలి

**- పిఆర్టియు తెలంగాణ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి**



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నూతన విద్యా విధానం ప్రకారం విధించిన టెట్ నిబంధనలు 2010 కన్నా ముందు నియామకమైన సీనియర్ ఉపాధ్యాయుల ప్రమోషన్లకు అశనిపాతంగా మారాయి అని టెట్ నిబంధనలు సడలించాలి అని పీఆర్టీయు తెలంగాణ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. వివిధ డీఎస్సీల ద్వారా నియామకమై దశాబ్దాల అనుభవంతో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులకు టెట్ నిబంధను చూపిస్తూ సీనియర్ ఉపాధ్యాయులను ప్రమోషన్లకు దూరం చేయడం దారుణం. అవే ఎన్సీఈఆర్టీ నిబంధనలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వ హయాంలో ఒకసారి అరకొర పదోన్నతులు కూడా జరిగాయి. ప్రభుత్వ అధికారులు టెట్ అనివార్యమని ఎక్కడా ఎప్పుడు సూచించకపోవడం ఎవరి తప్పిదం ఏళ్ల తరబడి ప్రమోషన్లు జరగనే లేదు. ఈ సంవత్సరం మార్చి నుండి సీనియర్ ఉపాధ్యాయులు ఒక్క ప్రమోషన్ కైనా నోచుకోకుండా నిరాశతోనె రిటైర్ అయ్యే ఈ దుస్థితి మన విద్యా వ్యవస్థకు కలగకుండా టెట్ నిబంధనలు సడలించాలి అని అన్నారు.

## కార్మికుల పై దాడి చేసిన కౌన్సిలర్ భర్త పాపారాయుడు పైన చర్య తీసుకోవాలి : సిఐటియు



**పాలమూరు మేజర్ న్యూస్:** ఎల్ఈడి లైట్ల కాంటాక్ట్ కార్మికులపై దాడికి పాల్పడిన మున్సిపల్ కౌన్సిలర్ జంగమ్మ భర్త పాపారాయుడును అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి, నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్, మున్సిపల్ యూనియన్ మాజీ అధ్యక్షులు కమర్ అలీ డిమాండ్ చేశారు. పాపారాయుడు చేతిలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కార్మికులు మోసిన్, చిన్నాలను బుధవారం సిఐటి యూ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి దగ్గరలోని 17వ వార్డు ఎర్రవెల్లి తండా దగ్గర ఎల్ఈడి లైట్ల కాంటాక్ట్ కార్మికులైన మహమ్మద్ మోసిన్, చిన్న అనే కార్మికులు ఎల్ఈడీ లైట్లు వేయడానికి వెళ్లారని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ జంగమ్మ భర్త పాపారాయుడు ఆవేశంగా వచ్చి మోసిన్, చిన్న అనే కార్మికులను అసభ్య పదజాలంతో అశ్లీలంగా బూతులు తిడుతూ అకారణంగా దాడి చేసి కట్టేతో విపరీతంగా కొట్టి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. బాధితులు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని, దాడికి పాల్పడ్డ వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూపర్డెంట్ జీవన్ కు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి - విద్యుత్ జిల్లా ఎస్సీ లీలావతి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రతిరోజు 24 గంటలు విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ జిల్లా ఎస్సీ లీలావతి అన్నారు మండల కేంద్రమైన ఉప్పునుంతల విద్యుత్ సబ్‌స్టేషన్ వారు బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఇలాంటి విద్యుత్ కోతలు లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని వారు తెలిపారు విద్యుత్తు పై ఎలాంటి అపోహలు నమ్మొద్దన్నారు తెల్ల రేషన్ కలిగి ఉండి 200 యూనిట్లు వినియోగిస్తున్న ఇంటి యజమానుల వద్ద బిల్లులు వసూలు చేయొద్దన్నారు అక్రమంగా విద్యుత్ వాడుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఈ అమరేందర్ సింగ్ లైన్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్ ఏడి కామేశ్వరరావు లైన్మెన్ కృపయా తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ



**తిమ్మాజిపేట మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కే సురేష్ బుధవారం తిమ్మాజీపేట మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఇప్పలపల్లి రాళ్లచెరువు తాండ ఆవంచ బుద్ధసముద్రం నేరేళ్లపల్లి మారేపల్లి ఎదిరేపల్లి మరికల్ గుమ్మకొండ బావాజీపల్లి కోడుపర్తి గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి పరిసరాలను పరిశీలించి కనీస వసతులపై ఆరా తీశారు. అంతకు ముందు తాసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఓటర్ నమోదు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ జెకె మోహన్ రెవెన్యూ ఆర్ఐ పవన్ కుమార్ మురళి రవి తదితరులు ఉన్నారు.

## 12 సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

### - మండల రెవెన్యూ అధికారి బి శ్రీకాంత్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీల్లో 12 సాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల రెవెన్యూ అధికారి బి శ్రీకాంత్ అన్నారు బంగారు మాట్లాడుతూ ఆర్డిఓ ఆదేశాల మేరకు మండలంలో సహాయక పోలింగ్ స్టేషన్లు పరిశీలించడం జరిగిందని ఈ విధంగా ఓటర్లకు ఓటరు సమాచార లేఖలను అందించడం మండలంలో మొత్తం 12 సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా 3830 మంది ఓటర్లు ఉన్న చోట ఈ కార్యాలయానికి ఇన్టిమేషన్ లేఖలు అందుతాయి అని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్ఐ రాజేశ్వర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి మార్గాలను సద్వినియోగం చేసుకోవాలి - మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** స్థానికంగా ఉండే ఉపాధి మార్గాలను సద్వినియోగం చేసుకొని యువత రాణించాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండల పరిధిలోని పెద్ద ఆదిరాల గ్రామంలో ఇమ్మడి మల్లేష్ యాదవ్ ఏర్పాటు చేసుకున్న మినరల్ వాటర్ ప్లాంట్ ను మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, మాజీ ముడా డైరెక్టర్స్ ఇంతియాజ్ ఖాన్,శంకర్ నాయక్, శ్రీకాంత్, మండల యూత్ ప్రెసిడెంట్ వీరేష్, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, కొండేడ్ సురేష్, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు నవీన్ రెడ్డి, మతీన్ పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మాజీ జెడ్పిటిసి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ నియోజకవర్గం లోని తెలంగాణ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావుని క్యాంప్ ఆఫీసులో బుధవారం వడ్డేపల్లి మాజీ జడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపల్ కౌన్సిలర్ అజయ్. ఎంపీటీసీ రోషన్న. వైస్ ఎంపీపీ చంద్ర గౌడ్. శ్రీనన్న అనుచరులు పాల్గొన్నారు

# ప్రలోభాలను నిరోధించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

- ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు పసిగట్టి అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలి
- ప్రలోభాలకు పాల్పడే వారి పై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలి
- మద్యం, నగదు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా పటిష్ట నిఘా ఉంచాలి
- సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలి
- చెక్‌పోస్టుల్లో సీజ్ చేసిన వివరాలను ప్రతీరోజు పోర్టల్ లో అప్లోడ్ చేయాలి
- అనుమానాస్పద లావాదేవీల సమాచారాన్ని ఐటీ శాఖకు అందించాలి




**వనపర్తిప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ప్రలోభాలను నిరోధించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్ఫోర్స్ మెంట్ బృందాలు పకడ్బందీగా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, వాణిజ్య పన్నులు, అబ్కారీ, ఆదాయ పన్నులు, ఇంటలిజె న్స్, బ్యాంకు శాఖల అధికారులతో ఎన్ఫోర్స్ మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల్లో ప్రలోభాలను అరికట్టేందుకు ఒక్కో శాఖ పరంగా చేయాల్సిన పనులు, వివిధ శాఖలమధ్య సమన్వయంపై దిశా నిర్దేశం చేశారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు పసిగట్టి అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రలోభాలకు పాల్పడే వారి పై కేసులు బుక్ చేసేవిధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న నిఘా వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ ఆరా తీశారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా మద్యం, నగదు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశించారు. బెల్టు షాపులు, సారా దుకాణాలపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ తదితర అన్ని టీములు అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేయాలని చెప్పారు. తప్పుడు సమాచారాన్ని, ఫేక్ న్యూస్ లను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. చెక్‌పోస్టుల్లో సీజ్ చేసిన వివరాలను ప్రతీరోజు పోర్టల్ అప్లోడ్ చేయాలని అదేశించారు. ఐటీ, వాణిజ్య పన్నులు, ట్రెజరీ సహా అన్ని విభాగాల అధికారులు ఎన్ఫోర్స్ మెంట్ ఏజెన్సీలతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.బ్యాంకుల్లో జరిగే లావాదేవీల పై గట్టి నిఘా పెట్టాలని అనుమానిత లావాదేవీలు, 10లక్షలకు మించిన లావాదేవీల పై నిఘా పెట్టాలని బ్యాంకర్లను సూచించారు. అనుమానాస్పద లావాదేవీల సమాచారాన్ని ఐటీ శాఖకు అందించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థవంతంగా అమలు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, డీటీవో, ఐటీ, పోస్టల్, అబ్కారీ, వాణిజ్య పన్నుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలలో విఫలం

### - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ సైదులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పదేళ్లలో యువతను మోసం చేశారని, భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు వారు అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలకేంద్రంలోని లింగోటం గ్రామంలో యువకులతో సమావేశం నిర్వహించి నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్ మాట్లాడుతూ యువత కేంద్ర ప్రభుత్వాన్ని ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు మోసం చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని వారు యువతకు పిలుపునిచ్చారు. 2012లో 2.1 శాతం ఉన్న నిరుద్యోగం 2024 నాటికి 6.6 శాతానికి పెరిగిందని వారు గుర్తు చేశారు యువతకి ఉపాధి అవకాశాలు కల్పించవలసిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రం రూ. 14.5 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిందని వారు అన్నారు రైల్వే రంగం నుంచి ఎల్ఐసి వరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశం లేకుండా చేసిందని కేంద్ర ప్రభుత్వాన్ని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిని కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యువతకి ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వాలు యువకులను పక్కదారి పట్టిస్తున్నారని వారు గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువకులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు కల్పియకుంటే ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయడం తప్పదని వారు అన్నారు. మార్చ్ 23న రాష్ట్రవ్యాప్తంగా భగత్ సింగ్ రాజు గురువు సుకుదేవుల వర్ధంతి సభలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు అంజనేయులు గ్రామ ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, కమిటీ సభ్యులు రవి, జీసస్ మహేష్, లింగం, సంతోష్, వినోదు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుంది



**గద్వాల మేజర్‌న్యూస్ :** సమాజ్ పార్టీ(బిఎస్పీ) జిల్లా కార్యాలయంలో జోగులాంబ గద్వాల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్.గద్వాల నియోజకవర్గ ఇన్చార్యులు బండారి ఎస్.రాజు. బండారి సునందు మాట్లాడుతూ పార్టీలోకి వ్యక్తులు వస్తుంటారు, పోతుంటారు అనీ స్పష్టం చేశారు. పార్టీ నిరంతరం నడుస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ 17స్థానాల్లో ఒంటరిగానే పోటీ చేస్తుందని అన్నారు. దేశంలో, రాష్ట్రములో ఏ కూటమితో బిఎస్పీ పార్టీకి పొత్తులు లేవనీ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా శ్రమించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థి గెలుపు కోసం పని చేద్దామని అన్నారు. అట్లాగే మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కుట్రలకు బహుజనులు బలి కావొద్దని కోరారు. కెసిఆర్ జిత్తులమారి నక్క అనీ విమర్శించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన కెసిఆర్, ఇప్పుడు బహుజనులను మోసం చేస్తున్నారనీ ఎద్దేవా చేశారు. కెసిఆర్ కుట్రలను దీటుగా ఎదుర్కొని, బిఎస్పీ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యం గా పని చేదాం అని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రాంబాబు, సవరన్న , వెంకటరాములు, ఉపేంద్ర , సికిందర్, బిసన్న , నాగేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆలయానికి విరాళం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** శ్రీశైలం ఉత్తర ద్వారం అయినా శ్రీ ఉమామహేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా ఆనాటి మారు మూల వెనుక బడిన విద్యా వసతుల్లేని అడవి ప్రాంతం లో ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1974 లో పదవ తరగతి విద్యను అభ్యసించిన, 1976 సంవత్సరంలో ఇంటర్ పూర్వ విద్యార్థులంతా కలిసి ఉమామహేశ్వర దేవస్థానంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ చిన్న నాటి మిత్రుడు కందూరి సుధాకర్ ఆలయ చైర్మన్ గా పనిచేస్తున్న ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధి చూసి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించి తమ వంతు సహాయంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి 25116/-రూపాయల విరాళం ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ కందురి సుధాకర్ కి అందజేశారు. ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదానానికి విరాళం అందించిన పూర్వ విద్యార్థులకు స్వామి వారి ఆశీస్సులు అందిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావ్ పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఎంబిసి జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎంబిసి ఒకేషనల్ జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కళాశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, కళాశాల ప్రిన్సిపాల్ తిమ్మోతిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఆంధ్రూ ఎలియాస్, ఎంబిసి హైస్కూల్ హెడ్ మాస్టర్ జగదీశ్వర్ రెడ్డి, చిన్న రాజు పాల్గొన్నారు

## 22న అగ్ని వీర్ సైనికుల ఎంపిక పై కొండనాగుల డిగ్రీ కాలేజీలో అవగాహన



**లింగాల, మేజర్‌న్యూస్:** యువత దేశానికి తరగని సంపదని అటువంటి యువత దేశానికి రక్షగా నిలబడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పాండు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు వ్యసనాలకు బానిస కాకుండా సామాజిక స్పృహ అలవర్చుకోని సమాజంలో సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22 ఉదయం 10 గంటలకు విద్యార్థులకు, యువకులకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీర్ సైనికుల ఎంపిక విధివిధానాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా 12 గంటలకు కల్వకుర్తిలో, రెండు గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే అవగాహన సదస్సులో అనుభవజ్ఞులైన సంబందిత అధికారులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీర్ సైనికుల సేవలు, విధుల పట్ల సంపూర్ణంగా విశ్లేషిస్తూ అర్హులైన వారితో ఎంపిక విధానంపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. 18 నిండిన ఆసక్తిగల యువతి యువకులు అందరూ తప్పనిసరిగా హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్‌న్యూస్ :** తెలకపల్లి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు వెనక కంపచెట్లలో గుర్తుతెలియని వ్యక్తి( దాదాపు 45 సంవత్సరాల వయసుగల)మృతి చెందినట్లు బుధవారం స్థానికులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చూడగా మృతదేహం 3 రోజుల క్రితం మరణించినట్లు తెలుస్తుందని మృతదేహం కుళ్ళిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. పూర్తి సమాచారం కోసం ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు ఎవరైనా గుర్తిస్తే ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు8712657715 ఎస్సై తెలకపల్లి, 8812657711 సిఐ నాగర్ కర్నూల్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



**మక్తల్, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిబంధనలను ప్రతిరాజకీయ పార్టీ ప్రతినిధులు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి రాజకీయ పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ప్రచారం ఇతర అనుమతులు ముందస్తుగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీ ఎన్నికలను విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

## ఎంపీ అభ్యర్థిగా మల్లు రవిని ప్రకటించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థిగా మల్లు రవిని ప్రకటించిన సందర్భంగా నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ లో డాక్టర్ మల్లు రవికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేసే నాయకునికి అధిష్టానం టికెట్ ఇవ్వడం గొప్ప నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.నాగర్ కర్నూల్ ఎంపి గా మల్లు రవి గెలుపొందుతారని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో నవాబ్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య బంగ్లా రవి ఓబీసీ సెల్ అధ్యక్షుడు బంక మల్లేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, కొల్లూరు కాజా, శ్రీహరి శివరాములు,కోట్ల రాజేష్,,జగన్, భాస్కర్, కృష్ణ గౌడ్, జాంగిర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందనలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలి - జెడ్పీ డిప్యూటీ సీఈఓ




**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. బుధవారం నారాయణపేట మండలం మహిళా సమాఖ్య భవనంలో మహిళా సభ్యులకు స్వీప్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సభ్యులు కృషి చేయాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు దాటిన వారిని ఓటర్ గా నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు పై అవగాహన కలిగి ఓటును వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.డిప్యూటీ సి.ఈ.ఓ. జ్యోతి, అడిషనల్ పి.డి. అంజయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉన్న పోలీస్‌వాహనాలను తనిఖీనిర్వహించిన జిల్లా ఎస్.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్న పోలీస్ వాహనాలను నాగర్ కర్నూల్ ఎస్పీ ఆఫీస్ ముందు జిల్లా ఎస్.పి గైక్వాడ్ రఘునాథ్ బుధవారం తనిఖీ నిర్వహించి వాహనాలు నడిపే డ్రైవర్లకు ఏ విధంగా వాహనాలను నడిపి ఎలా మెయింటైన్ చేసుకోవాలి అలాగే ఎలక్షన్ ఉన్నాయి కావున వెహికల్ నీ అనునిత్యం పరిశీలనలో ఉండే విధంగా ఎలాంటి ప్రాబ్లం వచ్చిన అప్పటికప్పుడే క్లియర్ చేసుకోవాలనీ అలాగే డ్రైవర్ చేయాల్సిన మరియు చేయకూడని పనులని వివరంగా చెప్పడం జరిగింది, జిల్లాలో ఉన్న పోలీస్ డ్రైవర్ లందరికీ దిశ నిర్దేశాలు చేసారు ఈ కార్యక్రమంలో అడిషనల్ భరత్, %ఞూా ూ=% నరసింహ చారి, %=× (మీూ%) రాఘవరావు %=× (ఖ౧ఎఱఅ%) పి.జగన్ మరియు ఆర్ .ఎస్ ఐ గౌస్ పాషా. పాల్గొన్నారు

## ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలి

### - అదనపు కలెక్టర్ రెవిన్యూ కె సీతారామారావు



**నాగర్‌కర్నూల్‌మేజర్ న్యూస్:** ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలని రైస్ మిల్లర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ రెవిన్యూ కె సీతారామారావు. బుధవారం జిల్లాలో గల సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ కె సీతారామారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. 2020-2021 , 2021 -2022 సంవత్సరాలకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలని ఆదేశించారు . 2023-24 సంబంధించి సీఎంఆర్ బియ్యాన్ని 30 ఏప్రిల్ 2024 లోగా ప్రభుత్వానికి అప్పజెప్పాలని లేని ఎడల రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున మిల్లర్ అందరూ తక్షణమే స్పందించి సీఎంఆర్ బియ్యాన్ని అప్పజెప్పాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి, జిల్లా మేనేజర్, రైస్ మిల్లర్ యజమానులు, తాసిల్దార్లు పాల్గొన్నారు.

## నూతన విద్యాసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### - పిల్లల పట్ల అశ్రద్ధ వహించరాదు - ఎస్ఐ నందికర్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** డాఫాడిల్స్ పాఠశాల నూతన సంవత్సర విద్య క్యాలెండర్ ను వీపనగండ్ల లో బుధవారం స్థానిక ఎస్ఐ నందికర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకోని అనుమతి లేకుండా లేకుండా బయటికి పంపకూడదన్నారు. అజాగ్రద్ధ వహిస్తే పిల్లలు వడదెబ్బ బారిన పడి ఇబ్బందులకు గురి అయ్యే ఆస్కారం లేకపోలదన్నారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెలవుల్లో విద్యార్థులు ఆటలు. పాటలు. సంస్కతిక కార్యక్రమాలను నేర్పించాలని ఎస్ఐ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.రాముడు. ఉపాధ్యాయులు లక్ష్మి. కళ్యాణి. రాజేశ్వరి. మాసంబీ. మౌనికతో పాటు తల్లిదండ్రులు ఆవుల నారాయణ.నాగరాజు. చిన్నయ్య పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి బంధువులను పరామర్శించిన ఎంపీ మన్నే



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన నీలకంఠ రెడ్డి సతీమణి కిడ్నీ వ్యాధి తో మృతి చెందిన విషయం తెలుసు కున్న మహబూబ్నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట స్పోర్ట్స్ అథారిటీ మాజీ చేర్మెన్ అల్లీపూర్ వెంకటేశ్వరెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చేర్మెన్ వారణాసి రామ్ ప్రసాద్,ప్రతాప్ , కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీల కోసమై డిజిటల్ వేయింగ్ స్కేల్ అందజేసిన తఖీ బాబా



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ టీకా సబ్ సెంటర్ కు గర్భిణీ స్త్రీల కోసమై డిజిటల్ వేయింగ్ స్కేల్ అవసరాన్ని తెలుసుకున్న రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు తఖీబాబా బుధవారం డిజిటల్ వేయింగ్ స్కేల్ ను తఖీబాబా అందజేశారు. గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగపడే ఈ డిజిటల్ వేయింగ్ స్కేల్ ను తఖీబాబా అందజేయడం పట్ల సబ్ సెంటర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ తఖీ బాబాను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌కి చెందిన దొండ రమేష్ తన పుట్టినరోజు సందర్భంగా. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్య సమస్యలతో వచ్చిన రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి సభ్యులు స్థానికులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మనీషా. దేవేందర్ రెడ్డి. అరవింద్ .పాల్గొన్నారు

## 24న కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్‌న్యూస్:** "ప్రపంచ కవితా దినోత్సవం"లి పురస్కరించుకొని ఈనెల 24 ఆదివారం సాయంత్రం 3గంటలకు తెలంగాణ సాహితి ఆధ్వ ర్యంలో కవి సమ్మేళనం నిర్వహించబడునని ఆ సంస్థ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు ఖాజా మైనోద్దీన్, కొప్పోలు యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రియల్ ఏరియా సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించబడే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జడ్పీచైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి వక్త సుభాషిణి, జగపతిరావు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కవి సమ్మేళనం నిర్వహణ పరిమళ్ ఆహ్వానము బి.కాళిదాసు సమన్వయం మహమ్మద్ ఖాజా మైనుద్దీన్, ప్రమోద్ కుమార్ చేయనున్నారని తెలిపారు. జిల్లాలోని కవులు, కవయిత్రులు, కవితా హృదయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని ప్రకటనలో కోరారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి : కేసు నమోదు



**అమ్రాబాద్,** అనుమానాస్పద స్థితిలో 26 ఏళ్ల యువకుడు మృతి చెందిన ఘటన పదర మండలం వంకేశ్వరం గ్రామంలో మంగళ వారం రాత్రి జరిగింది. గ్రామస్థుల వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఎల్కచేను స్వామి (26) మంగళవారం రాత్రి తమ సొంత పొలంలో చెట్టుకు ఉరి వేసుకున్నాడు. బుధవారం ఉదయం గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అం దించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని అమ్రాబాద్ సివిల్ ఆసుపత్రిలో పంచనామా నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొంత ఆర్థిక సాయం అందించి, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## ఏదులలో సారా పట్టివేత

**గోపాలపేట మేజర్ న్యూస్** ఏదుల గ్రామంలో కుందేళ్ళ బాయమ్మతో ఏడు లీటర్ల సారా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన గొల్ల బాయమ్మ భర్త బాలయ్య ఏ లాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా సారా విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో దాడి చేసి ఏడు లీటర్ల సారాను పట్టుకొని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు

## చెంచుల జీవనోపాధి పై ఎన్ఐఆర్డి టీమ్ సమీక్ష





**అమ్రాబాద్,** నల్లమల అభయార ణ్యం అమ్రాబా ద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో చెంచుల జీవనోపాధి, అటవీ ఉత్పత్తులు తదితర అంశాలపై ఎన్ఐఆర్డి బృందం ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. బుధవారం అమ్రాబాద్ మండలం సార్లపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఐఆర్డి హైదరాబాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్య రంజన్ మహకుల్ ఆధ్వర్యంలో 25 మంది బృంద సభ్యులు చెంచులతో ముచ్చటించారు. అటవీ ఉత్పత్తుల సేకరణ, వాటి మార్కెటింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చెంచులు తమ సమస్యలను బృందం ముందుకు తెచ్చారు. పర్యావరణ మార్పుల కారణంగా, చెంచేతరులు ఉత్పత్తుల సేకరణ కారణంగా అటవీ ఉత్పత్తులు భారీగా తగ్గాయన్నారు. కష్టపడి సేకరించిన కొద్దో గొప్పో ఉత్పత్తులు జీసిసి నందు అమ్మినా గిట్టుబాటు ధర అందడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే కొన్ని గిరిజన సంక్షేమ పథకాలు తమకు సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ఉత్పత్తుల సేకరణలో ఫారెస్ట్ నిబంధనలతో అటవీ శాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ నందు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్ లాల్, డిపిఎం లక్ష్మయ్య, ఐటిడిఎ అధికారులు, గ్రామ చెంచులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం, ప్రభుత్వానికి సమకూరిన ఆదాయం : జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గుర్తింపులేని 78 మోటార్ సైకిళ్ళు, ఆటోలు, మొత్తం 78 వాహనాలపై 102 సి ఆర్పిసి కేసులు నమోదు చేసి పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే వాహన డాక్యుమెంట్లు చూపించుకుని వాహనాలను తీసుకొని వెళ్లాలని , ఎవరూ రానందున గుర్తింపు లేని ప్రాపర్టీ గా పరిగణించి వనపర్తి జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఉంచడం జరిగిందని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి తెలిపారు. వనపర్తి జిల్లా పరిధిలోని (78) వివిధ రకాల వాహనాలను, జిల్లా ఎస్.పి నియమించిన బహిరంగ వేలానికి సంబంధించిన కమిటీ ఆధ్వర్యంలో బుధ వారం ఉదయం సమయం 10.30 గంటలకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ క్వార్టర్స్ నాగవరం లో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో 23 మంది పాల్గొని డబ్బులు చెల్లించి సంబంధిత వాహనాలను తీసుకువెళ్లారు. ఈ వేలం పాటలో ప్రభుత్వానికి 3, 60, 000 రూపాయల ఆదాయం వచ్చిందని,ఈ ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం జరిగిందని జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్.పి. వీరా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు , వనపర్తి టౌన్ సిఐ నాగభూషణం, వనపర్తి రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న దొడగుంటపల్లిలో చంద్రారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో ఏప్రిల్ 3వ తేదీన మాజీ సర్పంచ్ కుప్పిరెడ్డి వరలక్ష్మి భర్త కుప్పిరెడ్డి చంద్రారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన కుమారుడు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి తెలిపారు. ఓపెన్ టూ ఆల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 2వ తేదీ వరకు టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు రూ.7వేలు ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని , అదే రోజు డ్రా తీయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రథమ విజేతకు షీల్డ్‌తో పాటు రూ.లక్ష పదివేల నగదు , రెండవ విజేతకు షీల్డ్ , రూ.70వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని కుప్పిరెడ్డి అశోక్‌రెడ్డి, ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు పేర్కొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**మిడ్జిల్ మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు వారంతా మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరారు వారికి కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు సుమారు 40 మంది కార్యకర్తలు బిజెపిలో చేరారు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు బిజెపి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అండ్ రాజేశ్వర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు కావలి నరేందర్ ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 51ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** మండలంలోని బలిజపల్లి, జంగమాయపల్లి ఉన్నత పాఠశాలలో 1972-73 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ రంగాలలో స్థిరపడిన వారు 51ఏళ్ల తర్వాత కలుసుకున్నా.. అదే ఉత్సాహంతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు వేణుగోపాల్ శెట్టి, నారాయణ రెడ్డిని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జగన్మోహన్ గౌడ్, నరసింహారెడ్డి, వేణుగోపాల్ శెట్టి, ప్రభాకర్ రెడ్డి, మల్లెల నాగిరెడ్డి, నరసింహారావు, గోవర్ధన్ రెడ్డి,యాదవ రెడ్డి, గోపాల్ రెడ్డి, పురుషోత్తంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: యస్.ఐ ఎండి అబ్దుల్ ఖాదర్

**మాగనూరు మేజర్ న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని యస్.ఐ ఎండి. అబ్దుల్ ఖాదర్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన నేరడగం, కొల్పూర్ గ్రామాలలోపోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐ టి బిపి) కవాతు నిర్వహించడం జరిగింది అని యస్.ఐ తెలిపారు. ఈ సందర్భంగా మాగనూర్ యస్.ఐ ఎండి. అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని యస్.ఐ తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర నామినేటెడ్ చైర్మన్‌లను బోయలకు ఇవ్వాలి
- వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి
- వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఉమ్మల రాములు
- ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతిపత్రం అందజేసిన వాల్మీకి బోయలు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త కార్పొరేషన్ లో వాల్మీకి బోయ కార్పొరేషన్ కూడా చేర్చాలని ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి కి తన నివాసంలో బుధవారం బోయ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల రాములు, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ,కమిటీ, బోయ మురళి, సింగోటం నాయుడు తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లో వాల్మీకి కార్పొరేషన్ లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం కెసిఆర్ మాకు ఎస్టీ హోదా ఖచ్చితంగా కల్పిస్తామని మమ్మల్ని నట్టేట ముంచారని, అంతేకాక తీవ్ర ద్రోహం చేశారన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మీ సమస్యను వాల్మీకి కార్పొరేషన్ గురించి, వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ ఆల్రెడీ మేనిఫెస్టోలో కూడా పెట్టడం జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ ఐక్య కార్యాచరణ సభ్యులు రఘుపతి నాయుడు, బుడ్డన్న అంజి, రవి నాయుడు, బాలస్వామి నాయుడు, ఎద్దుల రవి నాయుడు, బాలస్వామి, గుజ్జుల రమేష్, మండ్ల గోపాల్, సురేష్ సంజన నాయుడు, వెంకటేష్ ,వినయ్, శివశంకర్, రాములు, చందు, లక్ష్మయ్య, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్ వద్ద ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సరిహద్దు రాష్ట్రాల చెక్ పోస్ట్ ల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబంది ప్రతి వాహనానికి క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ నారాయణపేట మండలంలోని జలాల్ పూర్, ఏక్లాస్పూర్ చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. చెక్పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ నిర్వహించాలని సూచించారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబంది డ్యూటీ రోస్టర్ రిజిస్టర్ ను, వాహనాల తనిఖీల నెంబర్లను రికార్డు చేసే రిజిస్టర్ను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్నికల విధులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని, జిల్లాలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రి సమయంలో రేడియం జాకెట్స్ ఉపయోగించాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. 50వేయిల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి అప్పగించాలని సూచించారు. 10 లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని ఎస్పీ తెలిపారు. చెక్పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావలిసిన అవసరాలను ఏర్పాటు చేయాలని, వేసవి తాపానికి కూలర్ ఏర్పాటు చేయాడం జరిగింది అని, ఎండలు ఎక్కువగా ఉన్నందున విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీళ్ళని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఎస్పీతో పాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# జడ్చర్ల అభివృద్ధి నా ధ్యేయం

## - కార్యకర్తలతో చిట్ చాట్‌లో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల అభివృద్ధి తన ధ్యేయమని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండల పరిధిలోని చిన్నఆదిరాల గ్రామంలో బుధవారం ఆయన కార్యకర్తల ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యల గురించి కార్యకర్తలను అడిగి తెలుసుకొని గ్రామ అభివృద్ధి కోసం చేయవలసిన పనుల గురించి వారితో చర్చించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్ పర్సన్ నిమర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల కౌన్సిలర్లు



**గద్వాల మేజర్‌న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సరితా తిరుపతయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీలో మంత్రి సమక్షంలో కండువా కప్పుకొని జిల్లా కేంద్రంలో క్యాంపు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గద్వాల్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి సరిత తిరుపతయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల్ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ వారితో పాటు 16 మంది కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. సరిత తిరుపతయ్య మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా సమన్వయంతో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే భేదాభిప్రాయం లేకుండా కాంగ్రెస్ పార్టీ అందర్నీ ఒకే విధంగా చూస్తుందని అన్నారు. పార్టీ కోసం అందరం కష్టపడాలని తెలిపారు జరిగే ఎమ్మెల్సీ ఎంపీ ఎన్నికల్లో చురుకుగా పనిచేయాలని అన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112, 7702532903

## సూర్య ఎఫెక్ట్

# ఎట్టకేలకు తెరుచుకున్న కార్యాలయం


తెరుచుకోని ఆర్అండ్‌బిఈఈ కార్యాలయం



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా ఆర్ అండ్‌బిఈఈ ఈ కార్యాలయం గత కొంతకాలం నుండి అధికారులు లేరు కార్యాలయం ఎప్పటికీ మూసే ఉంది. మంగళవారం సూర్య కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగ నిద్రమత్తు విడిచి బుధవారం అట్టి కార్యాలయాన్ని అధికారులు తెరిచారు. ఎది ఏమైనా జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు కనీసం వారనికొక్క సారైన పర్యవేక్షణ చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

# సిఆర్‌పిలు విద్యార్థుల సంఖ్యను పెంచాలి

## డిఈఓ - సిఆర్పిల రివ్యూ సమావేశం




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** బుధవారం ఆర్‌విఎం సమావేశ మందిరంలో నిర్వహించిన సిఆర్పీల రివ్యూ సమావేశాన్నీ ముఖ్యఅతిథిగా గౌరవ డీఈవో రవీందర్ నిర్వహించారు. డిఈఓ మాట్లాడుతూ సిఆర్‌పిలు వారి జాబ్‌చాట్ ప్రకారం పూర్తిస్థాయిలో వారి విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల ప్రకారం అత్యవసరమైన పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. సీఆర్పీలు వారి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని సూచించారు. విద్యాశాఖ ద్వారా జరుగుతున్న వివిధ కార్యక్రమాలను రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సి ఎం ఓ బాలు యాదవ్ , ప్లానింగ్ కోఆర్డినేటర్ గోవర్ధన్ గౌడ్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి




**జడ్చర్ల మేజర్‌న్యూస్:** టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉం టూ, ప్రజల పక్షాన పోరాడు తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్ల మండల పరిధిలోని మాచారం గ్రామంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎల్ఆర్ చలివేంద్రాన్ని మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మాచారం కేంద్రంగా ఇతర గ్రామాలకు వెళ్లే వారి దాహార్తి తీర్చడం మంచి పని అని రవిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాచారం గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రణీల్ చందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొంగలి జంగయ్య, మాజీ మూడ డైరెక్టర్ ఇంతియాజ్, యూత్ ప్రెసిడెంట్ వీరేష్, చారి, శంకర్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు